

# మానవ హృదయము

శ్రీ పి. వి. సుబ్బారావు చౌదరి.

"నీకు స్త్రీ హృదయం యింకా బాగా తెలీదు. వారిలోవున్న sociology నీ కిప్పుడు అర్థంకాదు" అని ఎప్పుడో చెప్పిన స్నేహితురాలుకు.

ఆవేళ కాలేజీకి శలవుదినము. అంచేత సత్యనారాయణ ("సత్యం"అని రెండక్షరాలతో పిలవటం అందరికి అలవాటు) ఏం తోచక సాయంత్రం నాల్గింటికే బయలుదేరాడు. షికారుకి వెళ్తూవెళ్తూ స్నేహితురాలైన సుశీల యింటిముందర ఆగాడు. "ఎవరండీ లోపల"అని కేకవేసాడు. "ఎందుకండీ" అంటూ ఒక సేవకుడు బైటకు వచ్చాడు. "లోపల సుశీలగారు ఉన్నారా?"

"ఆ, ఉన్నారండీ"

"సరే సత్యనారాయణగారు వచ్చారని చెప్పు" అన్నాడు సత్యం. ఇంతలోకే సేవకుడు తిరిగివచ్చి "అయ్యా చిన్నమ్మగారు స్నానంచేస్తున్నారు. మిమ్మల్ని వచ్చి కూర్చోమన్నారు." అని చెప్పి లోపలకు తీసుకెళ్ళాడు. గది అంతా నగ్న చిత్రాలతో నిండివుంది. సత్యం చూచినపటంవంకే పదిసార్లు చూడసాగాడు. ఇంతలో సుశీలవచ్చింది.

"Excuse me please కొంచము ఆలశ్యం

"Never mind సుశీలా నీ గదికి ఎప్పుడు వచ్చినా నన్నీ చిత్రపటాలు ఆకర్షిస్తాయి. ఇవి చాల చక్కగా వున్నయి."

"నగ్న చిత్రాలు కాబట్టా అవి అంత ఆకర్షణీయంగా వుంటానికి? కారణం అదిగో ఆ పటంచూడు సత్యం ఎంత బాగుందో" అంటూ ఝాన్సీ లక్ష్మీ బాయిపటంవంక చూపించింది.

"అబ్బ! ఆ స్త్రీ అట్లా భయంకరాకృతిదాల్చితే చూట్టం నాకు మహా అసహ్యంగా వుంటుంది. నీ వేమన్నా అనకో సుశీలా"

"అయితే స్త్రీలు పైకిరావటం నీకు యిష్టం లేదన్నమాట!"

"సుశీలా అక్కడే నీవు పొరపడుతున్నావు. స్త్రీలు పైకిరావటమే నా ముఖ్యోద్దేశ్యం వారుగూడా పురుషులవలే వున్నత విద్య అభ్యసింపవలెననే నా యిచ్ఛ"

"ఆ విద్యను వుపయోగించడానికి నీకు యిష్టము లేనప్పుడు దానిని అభ్యసించి నందువల్ల ప్రయోజనం?" అంది సుశీల.

"స్త్రీలు విద్య నభ్యసించినంత మాత్రాన అట్లా సంచరించాలి అనడం ఏమంత సమంజసంగా వున్నది? సుశీల, అట్లావీరావేశము పెంపొందించుట అన్న నిజముగా animal featureని మానవత్వములో వృద్ధి చేయుటకాదా" అని అన్నాడు అసహ్యముతో.

"దేశానికై పోరుసల్పే స్త్రీలల్లో వుండేది animal feature అని ఏనోటితో అనగల్గేవో నాకు అర్థమవుటలేదు. అట్లయితే సత్యం స్త్రీలు ఆటవస్తువులుగా వుండాలనాయేం నీకోరిక? కాలేజీల్లో స్త్రీలు

చదవటానికి నీవు యిష్టపడేది నిన్నుద్ధరించుకుంటానని కన్నమాట! వాళ్లని విలాసవస్తువులుగా అవసరము వచ్చినప్పుడు చూచుకుంటానికేనా నీవు co-education కావాలనేది."

"అవును సుశీలా A thing of beauty is a joy for ever అని Keats మహాశయుడు ఎందుకు చెప్పాడు"

"కాబట్టి స్త్రీలనుచూచి ఆనందించడానికన్నమాట వారినిగూడా కాలేజీలల్లో చదివించాలని నీవు వాదించేది. అబ్బ! ఎంత సంకుచితబుద్ధి నీది సత్యం"

సత్యం చటుక్కునలేచి కొంచెము పనివుంది మళ్లా వస్తాను" అన్నాడు.

"ఏమిటంత పెద్దపని సత్యం? మా కారులో బీచికి షికారుకువెళ్లి వచ్చిన తర్వాత వెళ్దువుగాని" అంటూ సుశీల సత్యం రెండుచేతులు పట్టుకుంది. సత్యం మంత్రబద్ధుడువలె కదలక మెదలక నిలచిపోయాడు. సుశీల అతనిని ఓరగంటచూస్తూ నిలబడింది.

"ఇదిగో సుశీలా, నిన్నుచూస్తే ఎందుకోగాని అపారమైన భక్తి, ప్రేమ......" అంటూ ఓచిన్న లెక్చరు ప్రారంభించబోయాడు.

"చాలు చాలు యిక నీ ధోరణికాసేపు కట్టిబెట్టు; కారు తయారుగా వుంది వెళ్దాం" అంటూ అతని చేయి పట్టుకొని తీసుకెళ్లింది.

* * *

"కిష్టాప్రివ్! అతను నీతో అట్లా వాదించాడంటే ఆశ్చర్యమేమీలేదు. చంచల హృదయుడు పాపం" అంది సుశీల cards కలుపుతూ.

"అదికాదు సుశీల, అతనికి ఒక వుద్దేశ్యమంటూ లేదు. అతని హృదయం ఒక crude politician నడకలాగ పరుగెత్తుతూ వుంటుంది. Butter-flyలాంటి మనిషి; స్త్రీ స్వాతంత్ర్యము కావాలంటాడు. ఒక స్త్రీ పరపురుషునితో కలసి మెలసి మాట్లాడినంత మాత్రాన దురభిప్రాయ పడతాడు" అన్నాడు కిష్టాప్రివు సుశీల పంచిన cards ఎత్తుకుంటూ,

"దీనికంతకూ కారణం అతడు తుచ్ఛకామోద్రేకు డగుటవలననే. అతను Co-education కావాలనేది పాపం పురుషులు స్త్రీలను రాత్రింతలు ఆట వస్తువులుగా చేసుకొనేది చాలక పగలుగూడ యిష్టమొచ్చిన స్త్రీవంక చూచుకొంటానికి కాబోలు అందుకనే గాబోలు అతనికి అట్టి విద్యావిధానమన్న యిష్టం"

"నిజంగా సుశీల యిటువంటి వారివల్లనే స్త్రీజాతి యింత అధఃపతనములో వున్నది" అన్నాడు కిష్టాప్రివు.

"ఆ...ఆ...ఆగు ఆగు అతను వస్తున్నాడు?" అంటూ సుశీల తనచేత్తో కిష్టాప్రివ్ నోరు మూసింది. సత్యంవస్తూ యిదంతా చూస్తూనే వున్నాడు.

"Hallo సత్యం నీవు యింకా రాలేదేమా అని అనుకొంటున్నాము. ఈకుర్చీ తీసుకో" అంటూ తాను కూర్చున్న కుర్చీని అందించింది సుశీల.

"Excuse me సుశీల, ఏమండి అటు వెళ్లుతూ మీరు వున్నారో లేదో అని చూట్టానికి వచ్చా; మళ్ళా వస్తా" అంటూ గిర్రున వెనక్కు తిరిగాడు.

"మానవ హృదయము! ఊ...తుచ్ఛ హృదయము" అంది సుశీల నిస్పృహతో.

* * *

ఆ రోజున సత్యం అట్లా వెళ్ళిపోయిన తరువాత మళ్ళా సుశీల యింటివాకిలి తొక్కలేదు. నాడు యింటిలోని వారంతా వూరికి వెళ్ళటం కిష్టాప్రివుగూడావూళ్లో లేకపోవడంచేత పాపం సుశీలకి ఏమీ తోచలేదు. సాయంత్రంపూట సత్యం యింటికి బయలుదేరింది. తీరా వెళ్ళితే అక్కడ అతనిగది బిడాయించివుంది. పక్కింటివారి నడిగితే "ఏమోనండీ మధ్యాహ్నమనగా వెళ్లారు, ఎక్కడికి వెళ్ళారో తెలీదు" అని చెప్పేరు. సుశీలపాపం నిరాశచెంది ఒకవేళ సత్యంవస్తే అతన్ని తనింటికి రావ

లసిందని ఒక చీటీరాసి కిటికీలోగుండా పడేసింది; తర్వాత యింటికి మరలింది. ఏమీతోచక ఒక్కర్తె యింట్లో కూర్చొని పుస్తకం చదువుకొంటూ వుంది. పొద్దుకూకుతూ వుంది. యింతలోకి "సుశీలా"అని సత్యం పిలిచాడు. పుస్తకము ఆవతల పారేసి వాకిట్లోకి వెళ్లింది. వాకిట్లో సత్యం తలవంచుకొని నిలబడ్డాడు.

Come-in సత్యం నీకొరకే ఎదురుచూస్తూ కూర్చున్నా" అంటూ అతన్ని లోనికి తీసుకెళ్ళింది.

"ఏమిటి సత్యం, మా యింటివైపైనా చూట్టం లేదు" అంటూ సుశీల కుర్చీనొకదాన్ని అతని వైపుకు లాక్కొని కూర్చుంది.

"ఆ! ఎప్పుడూ వస్తూవుంటే నీకు disturbance గా వుంటుందేమోనని రావటంలేదు" అన్నాడు సత్యం పెడమొగం పెట్టుకొని.

"నాకు disturbanceగా వుంటుందనా లేక నీ తత్వ మేమైనా మారుటచేతనా"?

"అబ్బే. అందుకనే, కిష్టారావు వస్తూవున్నాడా మీ యింటికి?

"ఆ రోజుకు పదిసార్లయినా వస్తూవుంటాడు. ఇవ్వాళ అతను వూరిలో లేడు. అందుకనే ఏమీతోచక మీ యింటికొచ్చాను."

"ఓహో అదా లేకపోతే నీవు మాయింటికెందు కొస్తావు"

"సత్యం, నీవంత సంకుచితంగా మాట్లాడుతావని నే ననుకోలేదు. ఈ శలవులకు నీవు యింటికి వెళ్ళేవేమో లేకపోతే మాయింటికి ఎందుకురావా అనుకున్నా; నిన్ననే కిష్టారావుచెప్పాడు వూళ్ళోనే వున్నావని"

"అబ్బ! ఏమిసమయస్ఫూర్తిసుశీల చాలు చాలు ప్రొద్దుపోతున్నది; నాతో ఏమిటి పని" అన్నాడు సత్యం.

"ఇవ్వాళ మా యింటిలోనే నొక్కర్తినే వున్నా నాకు భయం; కాబట్టి నీవు మాయింటిలో భోంచేసి పరుండాలి" అంది సుశీల.

"కాదుకాదు క్షమించాలి నేను వెళ్తాను' 'అంటూ సత్యం లేచాడు.

"వెళ్తావా? నామాట వినవా? సరేలే-నాకు భయంవేస్తుందని చెప్తూవుంటేనూ .." అని పాపం సుశీల దీనంగాచూస్తూ అతని రెండు చేతులూ పట్టుకుంది.

"ఈసారికి క్షమించాలి మీయింట్లో భుజిస్తాను గాని పండుకోలేను. అందుకు మాత్రం క్షమించక తప్పదు"అని సత్యం కూర్చున్నాడు.

"నీవు భోజనంచేస్తే నాకేమి వస్తుంటే నాకేమి యివ్వాళ మాత్రం మా యింట్లో పండుకొనక తప్పదు ఎవ్వరూ లేరు. నేనొక్కర్తిని భయంకాదా ఎం మహా వెళ్తానంటావు? సత్యం నిన్నుమాత్రం వదల్ను" అంటూ సత్యంచెయ్యి గట్టిగా పట్టుకుంది. యిక తప్పదుగదాయని సత్యం వొప్పుకున్నాడు. ఆ రాత్రికి యిద్దరికి ఒక చోటనే వడ్డించ్చింది సుశీల. భోజనముచేసి వచ్చిన తరువాత తన పడకగదిలో సుశీల రెండు పక్కలు వేసింది.

"సత్యం నిజంగా నీవు కఠిన హృదయుడవు; స్నేహానికి నీ హృదయములో తావులేదు" అంది సుశీల.

"సుశీల నా హృదయమంతా ప్రేమపూరితమై వుంది; నీవు గ్రహించలేదు"

"ఓహో అంత ప్రేమ హృదయులు కాబట్టేనా, నేనెంతవేడినా మొరటుపట్టు పట్టింది. దాని అర్థం నీకు నామీద ప్రేమ లేదన్నమాట"

"నీకు నామీద ప్రేమవున్నదా సుశీల"

"ఆ, సంపూర్ణంగా వుంది"

"అట్లయిన నే ధన్యుణ్ణి. సుశీలనిన్ను మనసార ప్రేమించా" అంటూ సత్యం చివాలునవెళ్ళి సుశీలను

కౌగలించుకొన్నాడు. మఱిమఱి హత్తుకొంటూ ముద్దిడుకొనసాగాడు. ఒక్కసారిగా అతని కౌగిలో నుంచి విడిలించుకొని "అబ్బ వుత్త మోటుమనిషి; ఇదా నీకుప్రేమ అంటే తెలిసింది" అంటూ కోపంతో చూసింది. సుశీల ముఖము యఱ్ఱబారింది. యింకనేమీ మాట్లాడక "చాలుచాలు మర్యాద యికనిద్దురపోండి" అని సత్యానికి అమర్చిన పక్క చూపించి తాను తన పక్కమీద పండుకుంది. పాపం సత్యం ఖిన్నుడై, ఏమీ మాట్లాడక ముసుగు కప్పుకొని నిద్రపోయాడు.

అర్ధరాత్రి అయింది. సుశీలకు ఎందుకో మెలకువ వచ్చి కళ్లు తెరచింది. సత్యం తన్ను గట్టిగా కౌగలించుకొని నిద్రపోతున్నాడని గ్రహించింది. నిద్ర లేపుదామన్నంత కోపమువచ్చే ఎందుకనో లేపలేదు. తాను కదిలితే అతనికి నిద్రాభంగ మౌతుందని కాబోలు కదలకుండా మళ్ళీ కళ్లుమూసుకొని నిద్రపోయింది. తెల్లవారింది సత్యం నిద్రనుండిలేచాడు. సుశీల అతనివైపు చూడక పెడమొఖము పెట్టింది.

"సుశీలా కోపము వచ్చిందా"

"ముందు నీకు తృప్తితీరిందా దొంగయేషపు దేనికి" అంది సుశీల కోపంతో.

"క్షమించాలి సుశీల తెలియక చేసాను"

"Animal feature అంటే ఇదేనా కాకపోతే ఇది అంతకంటే ఉత్కృష్టమైన feature కాబోలు మర్యాద వుండద్దూ" అది సుశీల.

పాపం సత్యం తలవంచుకొని యింటిదారి పట్టాడు.

"రానీ రానీ కిష్ట్రావుని, అతనితో నీsociology అంతా చెప్పక మాననులే"


## జగదేకరంభ

జగదేకరంభయన నీమెయే జగదేకరంభ. రంభఅంటే దేహసౌందర్యముచేతనేగాక శీలసౌందర్యముచే ప్రపంచాన్ని మెప్పించిననారీరత్నము. చమత్కారమైన కథ.

గ్లేజు ప్రతి 1-కి 0-10-0 తపాలాఖర్చు వేరు:

## మిత్రద్రోహము

తిన్నయింటికి వాసాలెంచు సామెతనుబట్టి యల్లబడిన రసవంతమగు నవల. ఇదివర కిట్టి నవల వెలువడలేదు. అపరాధాన్వేషణము అత్యద్భుతము. గ్లేజు ప్రతి 1-కి 0-8-0

తపాలాఖర్చు ప్రత్యేకము.

ధనలక్ష్మీ కంపెని,
సౌకారుపేట, మదరాసు.

## లీలా

లేక

## సురేంద్రనగరమణి

రసవంతమగు నవలారాజము

బాలురకు తలితండ్రులయందు భక్తియు, స్త్రీలకు పతియందలి ప్రేమయు, పురుషులకు రాజవిశ్వాసమును యీ గ్రంథపఠనచే యలవడును.

ప్రతి 1-కి రు. 1-0-0

ఆర్యా బుక్ డిపో,
19 తాండవరాయ మొదలివీధి, తిరువళ్ళికేణి, మదరాసు.